ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లికృష్ణారావు

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 29 : ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి జూపల్లికృష్ణారావు వెల్లడించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి గెలుపు కోసం పెద్దకొత్తపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ప్రచారంలో భాగంగా పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సంఘటితంగా కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నీటిపారుదల, అభివృద్ధి సంస్థ చైర్మన్ జగదీశ్వర్‌రావు, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జెడ్పీటీసీ గౌరమ్మ, నాయకులు నర్సింహ, చంద్రయ్యయాదవ్, చిన్నయ్య, సత్యం, లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

బల్మూరులో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అమ్రాబాద్, ఏప్రిల్ 29 : గ్రామాల్లోని సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మోహన్‌లాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ తదితర సమస్యలు లేకుండా ఆయా శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి పరిష్కరించాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ ప్రణిత పాల్గొన్నారు.

బల్మూరులో కాంగ్రెస్ ప్రచారం

బల్మూరు, ఏప్రిల్ 29 : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా సోమవారం అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, గిరివర్ధన్‌గౌడ్, రాధాకృష్ణ, యుగేందర్ రెడ్డి, శ్రీపతిరావు, శివగౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చౌక్కన్న పల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, ఏప్రిల్ 29 : మండలంలోని చొక్కన్నపల్లికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు చల్లా మధుసూదన్‌రెడ్డి నానమ్మ సోమవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళ్శ్రీనివాస్‌రెడ్డి తో పాటు పలువురు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, జంగయ్య, జోగయ్య నిరంజన్, ఈదులపల్లి శ్రీను, అశోక్, ఎల్ఎన్ రెడ్డి, ఎంపీటీసీ కుమార్ ఉన్నారు.

సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 29 : గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన విధంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీవో దేవేందర్ అన్నారు. సోమవారం మండలంలోని మార్చాలను ఆయన సందర్శించి పర్యటించారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా, నా క్లయింటు జమిల్ కౌసర్ భర్త మహమ్మద్ యామిన్ హఫీజ్, నివాసం: ఇం.నెం.8-1-346/36, డిలక్స్ కాలని, సహికపి, గోల్కొండ, హైద్రాబాద్ గారు, నాగర్‌కర్నూల్ నుండి జనవరి 2024లో హైద్రాబాద్‌కు గారు నాగర్‌కర్నూల్ నుండి జనవరి 2024లో హైద్రాబాద్‌కు మకాం మార్చినప్పుడు ఒరిజినల్ రిజిష్టర్డు దానపత్రము నెంబరు 2120/2018, తేది: 26-02-2018 డాక్యుమెంటు ఉంచిన ప్లాస్టిక్ హ్యాండ్‌కవర్ పోయినది. అట్టి విషయములో నాగర్‌కర్నూల్ పోలీస్ వారికి కూడా ఫిర్యాదు చేయనైనది. కావున అట్టి ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైన దొరికినచో ఈ దిగువ తెలిపిన చిరునామాకు అందించి తగిన పారితోషికము పొందగలరని మనవి.

ఎస్. హర్షవర్ధన్ రావు, న్యాయవాది
ఇం.నెం. 17-87, శ్రీనగర్‌కాలని,
నాగర్‌కర్నూల్. సెల్ నెం. 9440495473

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Nagarkurnool town కి చెందిన Syed Rabbani S/o Syed Pasha, aged 30 years, Occ: Business, R/o H.No.22-57, Santha Bazar, Nagarkurnool Town & Dist., **Applicant/Borrower** / నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

Schedule-1 : Residential House plot No.20, total extent 203.61 Sq.Yards, in Sy.No.68/A1/1, 68/A2/2, 68/E/1, 68A4/1, 68/VU/1, 68A3/1, 68/EE/1, 68/AA/1, 68A2/1 situated in the limits of Manthati Village, Nagarkurnool Mandal & Dist., **Bounded by:** East: Plot No.19, West: 30 ft. road, North: 30 ft. road, South: 30 ft. road, **Schedule-2** : Residential House plot No.21, total extent 183 Sq.Yards, in Sy.No.68/A1/1, 68/A2/2, 68/E/1, 68A4/1, 68/VU/1, 68A3/1, 68/EE/1, 68/AA/1, 68A2/1 situated in the limits of Manthati Village, Nagarkurnool Mandal & Dist. **Bounded by:** East:Plot No.22, West: 30 ft. road, North: 30 ft. road, South: land of Pedda Khadar

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899

NT-311840-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కాంగ్రెస్, బీజేపీలకు భంగపాటే..

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు

- కేసీఆర్‌ను తిడుతూ పబ్బం గడపుతున్న సీఎం రేవంత్
- ఆర్ఎస్‌పీని భారీ మెజార్టీ గెలిపిస్తాం
- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు

వంగూరు, ఏప్రిల్ 29 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లకు భంగపాటు తప్పదని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నేతలతో కలిసి గువ్వల బాలరాజు విలేకరులతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను అమలు చేయలేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను నోటికొచ్చిన పదజాలంతో నిత్యం తిడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పబ్బం గడుపుతున్నాడన్నారు. సర్వేలతో వచ్చిన రిపోర్టుతో ఖంగుతిన్న సీఎం రేవంత్‌రెడ్డి వార్డుసభ్యులు కానీ వ్యక్తులకు సైతం కండువాలు కప్పుతున్నారన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకతకు తోడు కేసీఆర్‌పై, బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజల్లో సానుభూతి వెల్లువిరిచిందన్నారు. సర్వే రిపోర్టుల్లో బీఆర్‌ఎస్‌కు అనుకూలపవనాలు వీస్తున్నాయని గ్రహించిన అధికార పార్టీ అడ్డగోలు కుట్రలకు తెరలేపే అవకాశం వుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం ప్రభుత్వం కూలుతుందని ఆ పార్టీ నేతలే గుసగుసలాడుకుంటున్నారన్నారు. రైతుబంధు, రుణమాఫీ చేయకుండా రైతులను నిండా ముంచిన అధికార కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఆగస్టు15 లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానన్న సీఎం రేవంత్ పేర్కొన్న దానికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరితే దాన్ని స్వీకరించే ధైర్యం వారికి లేదన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీగా డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించే విధంగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం ముమ్మరం చేయాలన్నారు. సమావేశంలో మండల బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ పుల్లయ్యయాదవ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గణేశ్‌రావ్, ఎంపీటీసీ శాయిలు, నాయకులు అంకు సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, అంజీ, లక్ష్మణ్, బాలస్వామిగౌడ్, జంగయ్య, కృష్ణ, రవియాదవ్, లక్ష్మణ్ నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆర్ఆర్‌లైబ్రరీ ఫౌండేషన్‌కు కవుల పుస్తకాలు

కల్వకుర్తి, ఏప్రిల్ 29 : రాజారామ్మోహన్‌రాయ్ లైబ్రరీ ఫౌండేషన్‌కు కల్వకుర్తికి చెందిన కవుల రచనలు ఎంపికయ్యాయి. రఘురాములు గౌడ్ రచించిన జనహితం, ఏదుల ఎర్రగట్టు మహత్యం, అ ల్వాల లక్ష్మణమూర్తి రచించిన సూర్యోదయం, శీనయ్య గౌడ్ రచించిన ఉమ్మడి జిల్లా వీరశిలలు పరిశీలన పుస్తకాలను కొనుగోలు చేసేందుకు లైబ్రరీ ఫౌండేషన్ నిర్ణయం తీసుకుంది.

'దళిత వ్యతిరేకి మల్లురవి'

కొల్లాపూర్‌రూరల్, ఏప్రిల్ 29 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి అంటరానితనాన్ని పాటిస్తూ దళిత వ్యతిరేకిగా మారారని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్‌మాదిగ ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల మల్లురవి అల్పాహారం చేస్తుండగా ఇద్దరు దండోరా కార్యకర్తలు ఆయన ముందు కుర్చీలో కూర్చోవడానికి వెళ్తే అభ్యంతరం చెప్పారని దేవనికుమార్ మాదిగ పేర్కొన్నారు. మల్లురవి వ్యవహారం చూస్తుంటే ముమ్మాటికి దళిత వ్యతిరేకేనని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలువక ముందే మల్లురవి వైఖరి ఇలా ఉందని, ఈ ఎన్నికల్లో దళితులంతా సంఘటితంగా మల్లురవిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్ సంస్కారమంతుడని, అందుకే ఆయనకు దళిత సంఘాలన్నీ ఎన్నికల్లో సంపూర్ణంగా మద్దతునిస్తున్నారని దేవనికుమార్‌మాదిగ పేర్కొన్నారు. ప్రవీణ్‌కుమార్‌ను ఎంపీగా గెలిపిస్తే నాగర్‌కర్నూల్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందనున్నదని ఆయన తెలిపారు. రెండు సార్లు ఎంపీగా మల్లురవి ఉండి ఈ జిల్లాకు ఒరగబెట్టింది ఏమిలేదని, అందుకే కొత్త నాయకుడికి ఎంపీగా పట్టంకడుదామని పిలుపునిచ్చారు.

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

- అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్
- పట్టణంలోని పెద్దమ్మతల్లి, గోకుల్‌నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్

వివరాలు వెల్లడిస్తున్న అదనపు ఎస్పీ రామేశ్వర్

అచ్చంపేట, ఏప్రిల్ 29 : శాంతిభద్రతలను కాపాడడంతోపాటు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా, ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకొనుటకు అవగాహన కల్పించేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ అపరేషన్ నిర్వహించామని అదనపు ఎ స్పీ సీహెచ్ రామేశ్వర్ అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున పట్టణంలో ని పెద్దమ్మతల్లి, గోకుల్‌నగర్ కాలనీల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పోలీసులు బృందాలుగా వీడి ఇంటింటికి వెళ్లి నివాసం ఉంటున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నా రు. అనుమానస్పదంగా ఉన్న వ్యక్తుల వివరాలను ఆరా తీశా రు. ఎలాంటి కాగితాలు లేని వాహనాలను సీజ్ చేశారు. అ నంతరం అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ఆదేశాల మేరకు అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్‌ను విజయవంతంగా ని ర్వహించామన్నారు. 70 ద్విచక్రవాహనాలు, కారు, ఆటో సీజ్ చేశామని పేర్కొన్నారు. కొత్త వ్యక్తులు అ నుమానంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచా రం అందించాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నిక ల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రవీందర్, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ కాంటాక్ట్‌లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు

ఆర్ఎస్పీకి మద్దతుగా బీఆర్‌ఎస్ నేతల ప్రచారం

తిమ్మాజిపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తిమ్మాజిపేట, ఏప్రిల్ 29 : తిమ్మాజిపేట మండల కేంద్రంలో సోమవారం బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ట కు మద్దతుగా స్థానిక నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎంపీగా ప్రవీణ్‌కుమార్‌కు మద్దతివ్వాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలో ఒక్క హామీ నేరవేర్చలేదని, గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం హాయంలో జరిగిన అ భివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ఇప్పటికే కనిపిస్తున్నాయన్నారు. మరోసారి కాంగ్రెస్‌కు, బీజేపీకి ఓటు వేస్తే గోసపడుతారని పేర్కొన్నారు. ఉ న్నత విద్యావంతుడు, ఐపీఎస్ అధికారి ప్రవీణ్‌కుమార్‌కు ఓటు వేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షు డు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, స్వామి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపిస్తాం

చారకొండ, ఏప్రిల్ 29 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రవీందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు వివరించి, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజ ల కు వివరించి ఓట్లు అడుగుతామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేరని, ఎన్నికల ముందు అనేక మాయ మాటలు చెప్పి అమలుకాని వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించారన్నారు. మండలంలో మంగళవారం నుంచి ప్రతి గడపగడపకు తిరిగి ప్రజావ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. సమావేశంలో బీఆర్‌ఎస్ రామకృష్ణ, రాంలాల్‌నాయక్ పాల్గొన్నారు.

అత్త, ఆడపడుచు కలిసి హత్య

లింగాల, ఏప్రిల్ 29 : అత్త, ఆడపడుచు కలిసి కోడలిని హత్య చేసిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం మేరకు.. వడ్త్యా విజయ (32)ను అత్త వడ్త్యా లక్ష్మి, ఆడపడుచు బుజ్జి కలిసి గొంతు నులిపి హత్య చేశారు. కాగా, మృతురాలి భర్త వడ్త్యా చంద్రు మద్యం సేవించి గాఢ నిద్రలో ఉన్న సమయంలో హత్య జరిగింది. మృతురాలికి భర్త చంద్రు, నలుగురు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. సమాచారం మేరకు ఘటనాస్థలిని సీఐ రవీందర్ పరిశీలించి విచారణ చేపట్టారు. కాగా, హత్యకు కుటుంబ కలహాలే కారణమని తెలిసింది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు..

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 29 : పట్టణంలో ని కల్యాణ్‌నగర్ సమీపంలో హైదరాబాద్ ప్ర ధాన రహదారిపై సోమవారం స్కూటీని కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన గణేశ్, శశికళ దంపతులు కల్యాణ్‌నగర్ నుంచి స్కూటీపైన వస్తుండగా కారు ప్రమాదవశాత్తు ఢీ కొనడంతో గణేశ్‌కు, శశికళ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అనంతరం హైదరాబాద్‌కు తరలించారు. ఈ విషయంపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

అథ్లెటిక్స్‌ల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

పథకాలు సాధించిన విద్యార్థులు

లింగాల, ఏప్రిల్ 29 : స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలస్వామి మాట్లాడుతూ తెలంగాణ 3వ స్ప్రిరీట్, మిడిల్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ పోటీలు సూర్యాపేట జిల్లాలో జరిగిన పరుగు పందెంలో పథకాలు సాధించినట్లు తెలిపారు. అండర్-18లో గణేశ్, భానుప్రసాద్ అనే విద్యార్థులు 100మీటర్ల పరుగు పందెంలో వెండి పతకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను పీడీ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

హోరాహోరీగా ఎంపీఎల్

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 29 : మండలంలోని మార్చాల గ్రా మంలో ఎంపీఎల్‌లో హోరాహోరీగా సాగుతోంది. సోమవారం మొదటి మ్యాచ్ డొక్కా వారియర్స్-సురేష్‌సూపర్ కింగ్స్‌ల మధ్య జరగగా సురేష్‌సూపర్ కింగ్స్ విజయం సాధించింది. అంతకుముందు క్రీడాకారులను మాజీ ఏఎంసీ చైర్మన్ బీఆర్‌ఎస్ నాయకుడు బాలయ్య పాల్గొన్నారు.

కల్తీపదార్థాలు అమ్మితే చర్యలు

- జిల్లా ఆహారభద్రత తనిఖీ అధికారి మనోజ్

వెల్దండ, ఏప్రిల్ 29 : బేకరీలు, హోటళ్లు , కిరాణం దుకాణాల్లో కల్తీ పదార్థాలు, నిత్యవసర సరకులు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని జిల్లా ఆహారభద్రత తనిఖీ అధికారి మ నోజ్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో పలు బేకరీలు, హోటళ్లు, కిరాణం దుకాణాలను ఆ యన తనిఖీ చేసి, పదార్థాలను, స రుకులను, ధాన్యాన్ని పరిశీలించి కొన్ని శాంపిళ్లను సేకరించారు. వా టిని ల్యాబ్‌కు పంపించి కల్తీ జరిగినట్లు తేలితే యాజమానిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడమే కాకుండా, లైసెన్స్‌లను రద్దు చేస్తానన్నారు. కల్తీ నివారణకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

సూపర్‌మార్కెట్‌లో జొన్నల శాంపిల్స్ తీసుకుంటున్న అధికారి

ఎస్పీ ప్రజావాణిలో ఐదు ఫిర్యాదులు

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 29 : నాగర్‌కర్నూల్ ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఐదు ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో సమస్యలపై ఆరాతీశారు. అనంతరం పరిష్కారానికై ఆయాప్రాంతాల పోలీస్ అధికారులకు సూచించారు.

తూడుకుర్తిలో బీజేపీ ఇంటింటి ప్రచారం

ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 29 : మండలంలోని తూడుకుర్తిలో ఇంటింటి ప్రచారంలో బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలోని ఆలయంలో పూజలు చేశారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బారెడ్డి, సుధాకర్, నారాయణచారి, రాజవర్ధన్‌రెడ్డి, భాస్కర్, రవీందర్‌రెడ్డి, పద్మయాదవ్, శ్రీశైలం ఉన్నారు.

రెండు నామినేషన్ల ఉపసంహరణ

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 29 : నాగర్‌కర్నూల్ 12 (ఎస్సీ) పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించిన వారిలో ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల ఉపసంహరణ ఏప్రిల్ 29వ తేదీన 21 మంది అభ్యర్థుల్లో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోగా ఎన్నికల బరిలో 19 మంది ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

బీజేపీతోనే దేశం అభివృద్ధి

వెల్దండ, ఏప్రిల్ 29 : దేశం అభివృద్ధి చెందాలంటే ప్రధానిగా నరేంద్ర మోదీ మరోసారి రావాలని బీజేపీ జిల్లా కార్యదర్శి జూలూరి బాలస్వామి అన్నారు. మండలంలోని కొట్ర రాచూర్ గ్రామాల్లో సోమవారం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సత్యం, శ్రీశైలం, జంగయ్య, మల్లయ్య ఉన్నారు.

గొల్ల, కురుమ యాదవులకు శిక్షణ

కొల్లాపూర్‌రూరల్, ఏప్రిల్ 29 : తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలో గొల్ల కురుమ యాదవులకు 30 రోజుల ఒగ్గు డోలు, విన్యాసాలు శిక్షణ కార్యక్రమం ఉంటుందని కోఆర్డినేటర్లు వర్దమాన్ చిరంజీవి, బాలస్వామి సోమవారం ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9494872358, 9959594898 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

వేర్వేరు ప్రాంతాల్లో చోరీ..

ఇంట్లో చిందర వందరగా వస్తువులు

నాగర్‌కర్నూల్‌టౌన్/తాడూరు, ఏప్రిల్ 29 : తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం చోటు చేసుకున్నది. ఎస్సై గోవర్ధన్ కథనం మేరకు నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యాలవాడకు చెందిన నాగమ్మ ఇంటికి తాళం వేసి ఆరుబయట నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న తులం బంగారం, రూ.30వేల నగదు, 15 తులాల వెండి చోరీకి గురైనట్లు ఎస్సై వెల్లడించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అదేవిధంగా తాడూరు మండలం సిర్సవాడ గ్రామానికి చెందిన కృష్ణయ్యగౌడ్ ఇంట్లో సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి 5 తులాల బంగారం, 20 తులాల వెండి, రూ.60వేల నగదు చోరీకి గురైనట్లు ఎస్సై మహేశ్ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

హోమ్ ఓటింగ్‌కు సహకరించాలి

అమ్రాబాద్, ఏప్రిల్ 29 : వచ్చే నెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికలకు సీనియర్ సిటిజన్ల కోసం హోమ్ ఓటింగ్‌కు ఏర్పాటు చేశామని, అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తాసీల్దార్ సరిత అన్నారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు.

అనాథ బాలికలకు ఉచిత డిప్లమా కోర్సులు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 29 : మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనాథ, ఆధారంలేని బాలికలకు హాస్టల్ వసతితోపాటు హైదరాబాద్‌లో డిప్లమా కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి సోమవారం ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు కోల్పోయిన అనాథబాలికలు, తల్లిలేదాతండ్రిని కోల్పోయిన, ఆధారంలేని వారికి అర్హతపరీక్ష లేకుండా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 15వతేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఎంఆర్‌సీ భవనానికి నిప్పు..

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 29: మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనానికి గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి 8గంటలకు నిప్పు పెట్టడంతో తలుపులు, కిటికీలు దగ్ధమయ్యాయి. అటుగా వెళ్తున్న వ్యక్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. చుట్టుపక్కల వారితో మంటలు ఆర్పించారు. దీంతో కార్యాలయంలోని ఎలాంటి ఆస్తినష్టం జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

పిల్లలకు ఆర్థికసాయం

కోడేరు, ఏప్రిల్ 29 : మండల కేంద్రంలోని ఎ స్సీ కాలనీలో తల్లిదండ్రులు చనిపోయి అ నా థలుగా మిగిలిన ముగ్గురుపిల్లలకు ఫ్రెన్స్ యూత్ ఆధ్వర్యంలో రూ.12వేలు సాయం అందజేశారు. కార్యక్రమంలో అబ్దుల్‌కరీం, ఎంపీటీసీ నర్సింహ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఊర్కొండ, ఏప్రిల్ 29 : మండలంలోని కొండేటి సుశీలమ్మ సోమవారం మృతి చెందింది. విషయాన్ని తమ అనుచరులతో తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.